# కీలెరిగిన వాత

మల్లాది వెంకట కృష్ణమూర్తి

> ఇద్దరు కానిస్టేబుల్స్ జాగ్రత్తగా రెక్కలు పట్టుకుని దింపారు అంజిగాడిని. ముందర ఇన్‌స్పెక్టర్, వెనక వాళ్ళు వచ్చారు. యూనిఫాంలో వున్న ఇన్‌స్పెక్టర్‌నిచూసి లేచి నిలబడింది నర్స్. ఇన్‌స్పెక్టర్ డాక్టర్ గదిలోకి వెళ్ళేడు. అయిదు నిమిషాలతర్వాత డాక్టరు బయటికివచ్చాడు.

మేడమీద చల్లగాలికి కుర్చీ వేసుకునికూర్చుని పెంట్ హౌస్ మేగజైన్‌ని తిరగేస్తూ, ఎందుకో ఎదురుగావున్న పాకలవైపు దృష్టి మళ్ళిస్తే. అంజిగాడి గుడిసముందు గుమిగూడిన జనం నా కంటపడ్డారు ఏదో విపరీతం జరగకపోతే అంతమందరారు

చేతిలోని పుస్తకం పక్కనపడేసి పిట్టగోడ దగ్గరికి వెళ్ళాను

"ఏమయింది"

గొంతు పెద్దదిచేసి అడిగాను

"అంజిగాడికి కడుపులో నొప్పి వచ్చింది దొరా" చెప్పాడు గుంపులోంచి ఒకడు

మేడదిగి మేగజైన్‌ని అలమారలో భద్రం చేసి చెప్పులు తొడుక్కున్నాను

"ఎక్కడికి?" అడిగాడు నా రూంమేట్.

జరిగింది చెప్పి మా గది ఎదురుగావున్న ఆ గుడిసెలవైపు నడిచాను నాకు దారి ఇచ్చారు మనుషులు

అంజిగాడి వయసు నా వయసు ఒకటే. ముప్పైనాలుగు. మంచం మీద పడుకుని గట్టిగా మూలుగుతున్నాడు వాడి మొహంచూస్తే వాడు పడే బాధ తాలూకు తీవ్రత తెలుస్తోంది.

"ఎంతసేపటినుంచి?" అడిగాను

"నాలుగయిదు గంటలనించి సార్ పావు గంటనించి మరీ ఎక్కువయింది" అంజిగాడి భార్య చెప్పింది. ఆ అమ్మాయికి కళ్ళనీళ్ళే తక్కువ!

"ఆస్పత్రికి తీసుకువెళ్ళండి రిక్షా తీసుకు రండి ఎవరయినా" జేబులోంచి రెండు రూపాయలనోటు తీసి అందించాను రిక్షా తీసుకు రావడానికి వెళ్ళాడొకడు

"ఎక్కడనొప్పి?" అడిగాను

"ఇక్కడ కుడివైపు" అంజిగాడు చూపించాడు నొప్పి ఆరంభమయిన చోట

"అంజిగాడి అయ్యకూడా రెండు సంవత్సరాలక్రితం ఇలాంటి నొప్పొచ్చి పొయ్యాడు"

అంజిగాడి భార్య చెప్పింది తర్వాత గట్టిగా ఏడవసాగింది

"ఛీ పూర్కో. ఏం కాదు" అన్నాను

అంజిగాడి కళ్ళల్లో నీళ్ళు ఏడుపు ఆపుకోలేకపోతున్నాడు.

"రిక్షా వచ్చింది" రిక్షా కోసం వెళ్ళిన వాడు చెప్పాడు

"జనరల్ ఆస్పత్రికేగా మాట్లాడింది?" అడిగాను.

"గవర్నమెంట్ ఆస్పత్రి"కి చెప్పాడతను

ఇద్దరు అంజిగాడిని తీసుకెళ్ళి రిక్షాలో కూర్చో పెట్టారు గుడిసెకున్న తడికతోచేసిన తలుపు తాళంవేసి వాడి పెళ్ళాం ప్రక్కన కూర్చుంది.

"నేనూ వస్తాను"

చెప్పి లోపలికివెళ్ళి బట్టలు మార్చుకుని సైకిలు తీసుకుని బయలుదేరాను ఇరవై నిముషాల్లో గవర్నమెంట్ హాస్పిటల్‌కి చేరుకున్నాం దారిలో అంజిగాడి మూలుగు ఎక్కువయింది ఆస్పత్రిలోకి వెళ్ళనివ్వలేదు గేటు దగ్గర వాచ్‌మన్

"మీరు లోపలికి అనుమతిచేసే టైంలోనే వస్తాయా రోగాలు వెళ్ళనీకనబడటంలా ఎలా బాధపడుతున్నాడో," గద్దించాను

అయినా వాడు తొణకలేదు వాడి చేతిలో రెండు రూపాయల నోటు వుంచితే గేటు తీశాడు

అంజిగాడిని రిక్షాదింపి జాగ్రత్తగా లోపలికి నడిపించాం ఇద్దరంకలిసి అవుట్ పేషెంట్ విభాగంలో నర్స్ చిటీరాసి అందించింది మాకు అంజిగాడితో డాక్టర్ దగ్గరికి నడిచాను.

కులాసాగా కూర్చుని సిగరెట్ తాగుతూ పెంట్‌హౌస్ మాగజైన్ చదువుతున్నాడు మా వంక కొద్దిగా చిరాకుగ చూశాడు ఎందుకు వచ్చారన్నట్టుగా.

నేను అంజిగాడి సంగతి చెప్పాను

మేగజైన్ టేబిల్‌మీద బోర్లాపరచి స్టెతస్కోప్ చెవులకి తగిలించుకున్నాడు. ఎందుకు వచ్చిందిరా భగవంతుడా అన్నట్లుగా ఓసారి దాంతో పరీక్షచేసి చెప్పాడు నాతో.

"బెడ్స్ ఖాళీలేవు"


మళ్ళీ మేగజైన్ అందుకున్నాడు

"కంప్లెయింట్ ఏమిటి?" అడిగాను కోపాన్ని కప్పిపుచ్చుకుంటూ

"లుక్స్‌లైక్ అపెండిసైటిస్"

డాక్టర్ ఎదురుగా కుర్చీలో కూర్చున్నాను పుస్తకంలోంచిచూశాడు డాక్టర్ నా వంక.

"నాకున్న కొద్ది పరిజ్ఞానంలో అపెండిసైటిస్ గురించి నాకు తెలిసింది ఇరవై నాలుగు గంటల్లో ఆపరేట్ చేయాలి లేకపోతే లోపల అది పగిలి మరణం సంభవిస్తుంది




అవునా?" ఇంగ్లీష్‌లో అడిగాను

"యూ ఆర్ పెర్‌ఫెక్ట్ కరెక్ట్"

"మరి బెడ్స్ ఖాళీల్లేవనడంలో మీ వుద్దేశం? ఈ పేషెంట్ చచ్చినా ఫర్వాలేదనా?"

"ఐ యామ్ సారీ బెడ్స్ ఖాళీల్లేకపోతే అందుకు బాధ్యుడిని కాను"

నా కోపాన్ని దిగమింగుకున్నాను. ఓ నిముషం ఆగి అడిగాను

"అయితే మేమేం చేయాలి?

"ఏదైనా ప్రయివేట్ నర్సింగ్‌హోమ్‌లో చేర్పించండి ట్రీట్‌మెంట్ కూడా ఇక్కడికన్నా బావుంటుంది"

"అది మంచి సలహా కాని మా దగ్గర డబ్బులేదు"

మౌనంగా వుండిపోయాడు డక్టర్.

"ఇంజక్షన్ ఇస్తారా?" భయం భయంగా అడిగాడు అంజిగాడు మేం ఇంగ్లీష్‌లో మాట్లాడుకుంది వాడికి అర్థంకాలేదు

మరో నాలుగయిదు నిముషాలు అలాగే కూర్చున్నాను ఏం చెయ్యాలా అని ఆలోచిస్తూ డక్టర్ మేం అసలక్కడ లేనట్లే ఆ పుస్తకం లోని నగ్న చిత్రాలు చూడడంలో లీనమయాడు

జీవంలేని ఆ విదేశీ సుందరాంగుల నగ్నత్వంలోని అందాన్ని కళ్ళతో పీల్చుకుంటున్నాడు

నేను లేచి నిలబడ్డాను.

"చూడండి" అన్నాను.

"ఏమిటన్నట్టుగా చూసాడు

"ఒకటి రెండు గంటల్లో ఈ పేషెంట్‌ని మీరు ఎడ్మిట్ చేసుకుంటారు" చెప్పాను స్థిరంగా

కొన్ని క్షణాలు భృకుటి ముడివేసి చూసాడు నా వంక

"అనుమానమా?"

"ఇవాళ బెడ్స్ ఖాళీ అవవు" చెప్పాడు

"నేను మాట్లాడేది బెడ్స్ గురించి కాదు

"అపెండిసైటిస్ కేస్ ఇది. బెడ్స్ ఖాళీలు లేవని అడ్మిట్ చేసుకోవడంలేదు మీ డాక్టర్" చెప్పాను

"విల్ యూ ప్లీజ్ లీవ్ మీ ఎలోన్?" కోపంగా అరిచాడు లేచి నిలబడి

"ష్యూర్ కాని తిరిగి వస్తాం" నవ్వి అంజిగాడి భుజం మీద చేయివేసి బయటకు నడిపించుకు వచ్చాను ఆత్రంగా మా కోసం ఎదురు చూస్తోంది అంజిగాడి భార్య

"ఇంజీషన్ ఇచ్చారా?" అడిగింది భర్తని

ఇవ్వలేదన్నట్టుగా వాడు తల అడ్డంగా వూపాడు.

"మనం వెళ్దాం మళ్ళీ కాసేపాగి వద్దాం" చెప్పాను ఇద్దరితో.

తర్వాత నర్సు దగ్గరికి నడిచాను

చిన్నగా నవ్వింది ఆ సంగతి నాకు తెలియనట్లుగా

"అతనేమవుతాడు మీకు" అడిగింది.

"నా గది ఎదురుకుండా ఓ గుడిసెలో వుంటాడు ప్రయివేట్ డాక్టర్ దగ్గర ట్రీట్‌మెంట్ తీసుకునేటంత డబ్బున్నవాడు కాదు"

"కనీసం ఓ నూట ఏభై అయినా ఇచ్చుకో గలిగితే డాక్టర్‌తో మాట్లాడతాను"

నర్స్ చెప్పిన సంగతి నచ్చకపోయినా, నవ్వుతూ ఎంతో ఫ్రేంక్‌గా ఆమె చెప్పిన తీరు నచ్చింది నాకు.

"ఎలాగూ మళ్ళీ ఇక్కడికి రాబోతున్నాం పైసా ఖర్చు లేకుండా పని జరుగుతుంది" అన్నాను

"ఈ డాక్టర్ డబ్బు తీసుకోకుండా ఆపరేషన్స్ చేయరు"

"మీరే చూడండి" బయటకి నడిచాను.

అంజిగాడి భార్య ఏడుస్తూ అడిగింది.

"ఏమయింది దొరా,"

"మీరు ఇంగ్లీషులో ఏం మాట్లాడుకున్నారు దొరా," అడిగాడు అంజిగాడు

"ఈ డాక్టర్ లంచం ఇస్తేకాని వైద్యం చేయడట" చెప్పాను

"లంచమా," తెల్లబోయింది అంజిగాడి భార్య

"ఎంతట," అడిగాడు అంజిగాడు బాధతో రొప్పుతూ

"మనం లంచం ఇవ్వకుండా చిన్నపని చేసే ఈ డాక్టర్ నీకు బాగుచేస్తాడు అలా చేద్దామా," అడిగాను

"ఏం చేయాలి," ఇద్దరూ ఒకేసారి అడిగారు

ఏం చేయాలో చెప్పాను

"అమ్మో!" ఇదరూ ఒకేసారి అన్నారు. తర్వాత ఇద్దరూ ఒకరి మొహాం ఒకరు చూసుకున్నారు భయంగా.

"భయపడాల్సిన పనిలేదు అంతా పుత్తుత్తిగా జరుగుతుంది ఆ ఇన్‌స్పెక్టర్ నా స్నేహితుడే" చెప్పాను.

"వద్దు దొరా" చెప్పింది అంజిగాడి భార్య.

"వద్దు!" అంజిగాడు నోరు విప్పి చెప్పలేదు కాని వాడి చూపులే చెప్పాయి.

"మీకేం భయం లేదు. అంతా నే చూసుకుంటాను"

రిక్షా పిలిచి టౌన్ పోలీస్ స్టేషన్‌కి మాట్లాడాను

అంజిగాడు, వాడి భార్య ఒకరిక్షాలో. నేను సైకిల్ మీద పదినిముషాల్లో చేరుకున్నాం పోలీస్ స్టేషన్

"వద్దు దొరా" చెప్పాడు అంజిగాడు పోలీసులంటే వుండే భయంఅంతా వాడి మొహంలో పీట వేసుకుని కూర్చుంది పెగా వాడిని ఇన్‌స్పెక్టర్ దగ్గరికి తీసుకువెళ్ళేకారణం కూడా భయంకలిగించేవే మరి

"హలో ఏమిటి దారితప్పినట్టున్నావు ?" ఇన్‌స్పెక్టర్ నన్నుచూసి ఆదరంగా పలికరించాడు

"నీతో పనిపడింది" అన్నాను ఎదురుగా కూర్చుని

"దొంగతనం జరిగిందా ? వీళ్ళెవరూ ?" నావెంట వచ్చిన అంజిగాడిని వాడిభార్యని చూసి అడిగాడు

* * *

పోలీస్‌స్టేషన్ నించి సరాసరి మళ్ళీ గవర్నమెంట్ హాస్పిటల్‌కి చేరుకున్నాను సైకిల్ మీద అంజిగాడిభార్య రిక్షాలో వచ్చింది వాచ్‌మన్ చేతిలో ఓ రూపాయి పెట్టాను ఈసారికూడా లోపలికి వెళ్ళడానికి ఇబ్బంది కలగలేదు

తిరిగివచ్చిన నన్నుచూసి నర్స్ నవ్వింది

"తెచ్చారా ?" అడిగింది వుత్సాహంగా

"ఏమిటి ?" అడిగాను.

"డబ్బు"

"లేదు"

మోహం చిట్లించింది

"పేషెంట్ వస్తున్నాడు ఆపరేషన్ థియేటర్ సిద్ధంగా వుంచండి" నవ్వుతూ చెప్పాను

నా మాటల్లోని నమ్మకాన్ని గుర్తించి అడిగింది

"హెల్త్ మినిష్టర్ దగ్గరనుంచి రికమెండేషన్ లెటర్ తెచ్చారా ? లేక ఆయనే వస్తున్నారా ?"

"వేచి చూడండి"

అంజిగాడిభార్య నేలమీద చతికిలపడింది ఆందోళనగా కదులుతున్నాయి ఆ అమ్మాయి కళ్ళు

ఇరవై నిముషాల తర్వాత గవర్నమెంట్ హాస్పిటల్ గేటు తెరుచుకుంది. పోలీస్ వేన్ ఒకటివచ్చి ఆగింది ఆవరణలో అందులోంచి ఇద్దరు కానిస్టేబుల్స్ జాగ్రత్తగా రెక్కలు పట్టుకుని దింపారు అంజిగాడిని

ముందర ఇన్‌స్పెక్టర్. వెనకవాళ్ళు వచ్చారు యూనిఫాంలోవున్న ఇన్‌స్పెక్టర్‌ని చూసి లేచి నిలబడింది నర్స్. ఇన్‌స్పెక్టర్ డాక్టర్ గదిలోకి



## డబ్బు....డబ్బు

సుబ్బిశెట్టికి డబ్బుకాంక్ష అంతాఇంతా కాదు

లక్ష్మీదేవిగురించి ఘోరమైన తపస్సు చేశాడు

కొన్నేళ్ళకు లక్ష్మీదేవి ప్రత్యక్షమయింది.

"ఎంతడబ్బుకావాలి ?" అని అడిగింది భక్తుడ్ని చూసి.


సుబ్బిశెట్టి తెగ ఆలోచించాడు లెక్కలు కట్టాడు. అవిఎంతకీ తెగలేదు.

"అమ్మా! నీదగ్గర ఎంతడబ్బుంది ?" అనిఅడిగేడు చివరికి.

—విజేంద్రనాధ్ ప్రసాద్ (ఆదోని)

ఆలోచన్లు

రమ



వెళ్ళేడు. నాలుగయిదు నిముషాల తర్వాత డాక్టరు బయటికి వచ్చాడు హడావిడిగా

"అతనే పేషెంట్" ఇన్‌స్పెక్టర్ అంజిగాడి వైపు చూపించాడు

కొన్నిక్షణాలు తెల్లబోతూ చూసాడు డాక్టర్ అంజిగాడివంక తర్వాత చూపులు నావైపు మళ్ళాయి

నేను చిన్నగా నవ్వాను

"నర్స్ ఇతన్ని అడ్మిట్ చేసుకో" చెప్పాడు డాక్టర్ నర్స్‌తో గట్టిగా అన్నాను

"మీ డాక్టర్‌తో చెప్పండి నా దగ్గర నూట ఏభై రూపాయలులేవని"

అరగంట తర్వాత డాక్టర్ ఆపరేషన్ థియేటర్‌లోకి వెళ్ళాడు హాస్పిటల్ డ్రస్ తొడుక్కున్న అంజిగాడిని స్ట్రెచర్‌మీద లోపలికి తీసుకువెళ్ళారు

అంజిగాడిభార్య ఏడుస్తోంది నిశ్శబ్దంగా. ఆపరేషన్ అంటే భయం సహజం మనిషికి అందులో చదువురాని వాళ్ళకి మరీ

"ఊర్కో. ఏంకాదు ఫర్వాలేదు" ధైర్యం చెప్పాను నేను

"ఇన్‌స్పెక్టర్ తీసుకువచ్చాడు ఆ పేషెంట్‌ని?" నా దగ్గరికివచ్చి మెల్లగా అడిగింది నర్స్.

"అవును"

"అతను.... ఆ పేషెంట్ పోలీస్ కస్టడీలో వున్నాడా?" అడిగింది.

ఆ నర్స్ రాసింది అంజిగాడు కేస్‌షీట్.

"అవును" నవ్వి చెప్పాను

"నా గదిలోని టైంపీస్ దొంగతనంచేసాడు పట్టుకున్నాను తీసుకెళ్ళి పోలీస్ స్టేషన్‌లో అప్పచెప్పాను"

"ఎప్పుడు జరిగింది ఇది" ఆశ్చర్యంగా అడిగింది

"ఇందాకే మీ ఆస్పత్రినుంచి బయటికి వెళ్ళాక"

నమ్మలేనట్టుగా చూసింది నా వంక

"వాడు కస్టడీలో వుండగా కడుపునొప్పి వచ్చింది కస్టడీలోవున్న నేరస్థుడికి అనారోగ్యంగా వున్నప్పుడు తగినచికిత్స చేయించటం పోలీస్ డిపార్ట్‌మెంట్ బాధ్యత వాళ్ళని ఈ వూళ్ళో ఈప్రభుత్వ ఆస్పత్రికే తీసుకువస్తారు ఇన్‌స్పెక్టర్ వస్తే డాక్టరు బెడ్‌లేం ఖాళీల్లేవు అంటాడనుకోలేదు నేను అనలేదు కూడా అన్నాడా?"

"నిజంగా దొంగతనం చేసాడా?" అడిగింది నర్స్ అనుమానంగా.

చిన్నగా నవ్వాను

"ఆపరేషన్. పోస్ట్‌ఆపరేషన్ కేర్ అయ్యాక నేను నా కంప్లయింట్ విత్‌డ్రా చేసుకుంటాను నా రూంమేట్ తీసుకువెళ్ళాడు టైంపీస్. నాకు తెలీనా సంగతి అవసరం అయినప్పుడు అతను వూరునించి వచ్చి "సారీగురూ అనుకోకుండా వూరువెళుతూ నీ టైంపీస్ తీసుకువెళ్ళాను" అంటాడు ఆ సంగతి ఇన్‌స్పెక్టర్‌కిచెప్పి అంజిగాడిని అంటే ఆ పేషెంట్‌ని.... విడిపిస్తాను"

నర్స్ కళ్ళలో ఆశ్చర్యం స్పష్టంగా కనిపించింది.

నేను లేచి డాక్టర్ గదిలోకివెళ్ళాను టేబిల్ మీద మేగజైన్ కనబడలేదు డ్రాయర్ తెరచి చూసాను లోపల వుంది ఆ డిసెంబరు 1979 సంచిక

పెంట్‌హౌస్ మేగజైన్ అందుకుని కుర్చీలో కూర్చుని తెరిచాను.


నర్స్ డాక్టర్ గదిలోకి వచ్చింది

"ఆ ఇన్‌స్పెక్టర్ మీ స్నేహితుడుకదూ?" అడిగింది నవ్వుతూ.

"అవును"

నా చేతిలోని పుస్తకం చూసింది. సిగ్గుతో ఆమె బుగలు ఎఱ్ఱబడలేదు చాలామామూలుగా చందమామని చూసినట్లు చూపించి బయటకి నడిచింది.

కుర్చీలో వెనక్కి వాలి ఒక్కో పేజీతిప్పసాగాను.



విక్రయశాలలు : ఆంధ్రప్రదేశ్ : 21-7-802, హైకోర్టు ఎదుట, హైదరాబాద్-500 002.
కర్ణాటక : 2 బి.వి.కె. అయ్యంగార్ రోడ్, బెంగుళూర్.